RNI NO.TELTEL/2023/90455

# మన ప్రజాప్రతినిధి
దినపత్రిక

ఎడిటర్ : జి.శ్రీనివాస్ సంపుటి : 2 సంచిక : 157 శనివారం, ఏప్రిల్ 05 2025, పేజీలు - 4 వెల : 2/-

https://epaper.manaprajaprathinidhi.com

PUBLISHED FROM : TELANGANA / ANDHRAPRADESH

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో మన ప్రజా ప్రతినిధి దినపత్రికకు, టీ.వి ఛానల్ కు జిల్లాల వారీగా, స్టాఫ్ రిపోర్టర్ మరియు మండలాలకు రిపోర్టర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్ కావలెను అనుభవం ఆసక్తి ఉన్నవారు
సంప్రదించండి
7382966665
7382566600

## హిందువుల రక్షణపై
# దృష్టి పెట్టండి

– బంగ్లా నేతకు ప్రధాని మోడీ హెచ్చరిక లాంటి సూచన



**బ్యాంకాక్,ఏప్రిల్ 4:** బంగ్లాదేశ్‌లో హిందువుల రక్షణకు తక్షణ చర్యలు తీసుకోవాలని భారత్ కోరింది. ఈ మేరకు థాయిలాండ్ పర్యటనలో ఉన్న ప్రధాని మోడీ బంగ్లా తాత్కాలిక ప్రభుత్వాధినేత యూనస్‌తో భేటీలో నిర్మొహమాటంగా ఈ విషయం చెప్పారు. బంగ్లాదేశ్ తాత్కాలిక ప్రభుత్వాధినేతగా అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారి మహ్మద్ యూనస్, భారత ప్రధాని నరేంద్రమోడీతో భేటీ అయ్యారు. థాయ్‌లాండ్ బ్యాంకాక్‌లో 6వ బిమ్‌స్టెక్ శిఖరాగ్ర సమావేశంలో ఇరువురు నాయకులు సమావేశమయ్యారు. రెండు దేశాల మధ్య సానుకూల, నిర్మాణాత్మక సంబంధం అవసరారన్ని ప్రధాని మోడీ యూనస్‌కి తెలియజేశారు. అదే సమయంలో పర్యావరణాన్ని దెబ్బతీసే విధంగా మాట్లాడటాన్ని నివారించాలని కోరారని విదేశాంగ మంత్రి విక్రమ్ మిస్రీ విలేకరుల సమావేశంలో చెప్పారు. భారతదేశంలోని ఈశాన్య రాష్ట్రాల గురించి యూనస్ వ్యాఖ్యలు చేసిన కొన్ని రోజుల తర్వాత ప్రధాని మోడీ నుంచి యూనస్‌కి హెచ్చరిక లాంటి సూచన రావడం గమనార్హం. ఇటీవల ఈశాన్య రాష్ట్రాలలోకి మా ప్రభావాన్ని విస్తరించాలని చైనాను యూనస్ కోరుతున్న వ్యాఖ్యలు వైరల్‌గా మారాయి. యూనస్ తీరుపై భారత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. తాజాగా, మోడీ-యూనస్ భేటీలో బంగ్లాదేశ్‌తో ద్వైపాక్షిక సంబంధాలను బలోపేతం చేయడానికి భారత్ నిబద్ధతను ప్రధాని మోడీ పునరుద్ఘాటించారు. గతేడాది షేక్ హసీనా పదవి నుంచి దిగిపోయినప్పటి నుంచి రెండు దేశాల మధ్య సంబంధాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. బంగ్లాదేశ్ వ్యాప్తంగా హిందువులు, ఇతర మైనారిటీలపై దాడులు జరిగాయి. ఈ దాడుల పట్ల భారత్ తన అభ్యంతరాన్ని బంగ్లాదేశ్‌కి తెలిపింది. దాడులను అడ్డుకోవాలని సూచించింది. ఈ భేటీలో ప్రజాస్వామ్య, స్థిరమైన,

వివరాలు 2లో

## తనిఖీ చేస్తే అక్రమ వ్యాపారం
# గుట్టురట్టు

**చేబ్రోలు, ఏప్రిల్ 4 (మన ప్రజా ప్రతినిధి) :** ఉమ్మడి, గుంటూరు జిల్లాలో ప్రస్తుతం రేషన్ పంపిణీ జరుగుతుంది. కార్డుదారుల నుండి పిడిఎస్ రైస్ ను కొనుగోలు చేసిన వారు ద్విచక్రవాహనాల ద్వారా బాపట్ల జిల్లా చుండూరు గ్రామ శివారులో ఉన్న రైస్ మిల్లు కు తరలిస్తున్నారు. అక్రమ వ్యాపారానికి అడ్డగా మారిన ఈ రైస్ మిల్లు పై యంత్రాంగం ప్రస్తుతం పటిష్ట తనిఖీలు నిర్వహిస్తే భారీగా పేదల బియ్యం పట్టుబడనుంది.



దొడ్డిదారిలో కోట్లు కొల్లగొడుతున్న ఈ నల్ల వ్యాపారానికి అడ్డుకట్ట పడనుంది. ఈ రైస్ మిల్ నిర్వాహకుడు ఏ పార్టీ అధికారంలో ఉన్న. తన అక్రమ వ్యాపారాన్ని యదేచ్ఛగా కొనసాగించడం గమనార్హం. అవసరానికి రంగులు మార్చిన ఊసరవెల్లి చందానఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ పంచన చేరతాడు. ప్రముఖులతో దిగిన చిత్రాలను సామాజిక మాధ్యమాలలో పంచుకుంటాడు. తద్వారా తన అక్రమ వ్యాపారానికి ఈ చిత్రాలు రక్షణ కల్పిస్తాయని పథక రచన చేసి కొంతవరకు సఫలీకృతుడౌతాడు. యంత్రాంగం ఈ మిల్లు పై డేగ కన్ను వేసి చర్యలు తీసుకోకుంటేపేదలకు మంచి చేయాలనే ప్రభుత్వ సంకల్పం దారి మళ్ళీ అక్రమార్కులకుకోట్లు కొల్లగొట్టే ఆదాయ వనరుగా మారుతుంది.

## దేవుడు భూములు దోచుకుంటే
# శిక్ష తప్పదు

• వక్ఫ్ బిల్లు ఆమోదంతో ఆస్తుల పరిరక్షణ, జవాబుదారీతనం : పవాన్‌కళ్యాణ్



**అమరావతి,ఏప్రిల్ 04:** తాను 2008-2009 చట్టం చెప్పినట్లుగా, దేవుని ఆస్తి దోచుకోవడం కేవలం దేశ ద్రోహం కంటే ఎక్కువని.. ఇది దేవుడికి ద్రోహమని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. వక్ఫ్ సవరణ బిల్లు పార్లమెంటు ఉభయ సభల ద్వారా ఆమోదం పొందడం కేవలం పార్లమెంటరీ విజ యం కంటే ఎక్కువ ప్రతిబింబిస్తోందని ఇది న్యా యం, పారదర్శకత, జవాబుదారీతనం వైపు ఒక చారిత్రాత్మక అడుగు అని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతు

వివరాలు 2లో




## వికసిత్ భారత్‌యూత్‌లో తెలుగు అమ్మాయి ప్రతిభ

– కేంద్ర మంత్రి చేతులమీదుగా
అవార్డు ప్రదానం

## శ్రీరామనవమి శోభాయాత్రకు
# భారీ బందోబస్తు

- ప్రత్యేక చర్యలు తీసుకుంటున్న నగర పోలీసులు
- సమన్వయ సమావేశంలో సిపి వెల్లడి



**హైదరాబాద్, ఏప్రిల్ 04:** నగరంలో నిర్వహించే శ్రీరామ నవమి శోభాయాత్ర సందర్భంగా పోలీసులు ప్రత్యేక చర్యలతో పాటు భారీ బందోబస్తు ఏర్పాట్లు చేశారు. నగరంలో నిర్వహించే శోభాయాత్రకు దేశ వ్యాప్తంగా గుర్తింపు ఉందని, శోభాయాత్రను శాంతియు తంగా, ప్రశాంతంగా నిర్వహించుకోవాలని నగర సీపీ సీవీ ఆనంద్ సూచించారు. శ్రీరామనవమి శోభా యాత్ర సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వివిధ శాఖల

వివరాలు 2లో

# జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

గతంలో ఇలాంటి ఘటనలు చూశామా..? : కేటీఆర్



**హైదరాబాద్, ఏప్రిల్ 04:** హైదరా బాద్ సెంట్రల్ యూనివర్సిటీలో కుక్కల దాడిలో ఓ జింక ప్రాణాలు కోల్పోయిన సంఘటన ఎంతోగానో కలిసివేసిందని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. ఇదివరకు ఇలాంటి ఘటనలు ఎప్పుడైనా హెచ్‌సీయూలో చూశామా అని కాంగ్రెస్‌ను ఆయన నిలదీశారు. ఈ రక్తపు మరకలు కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ చేతికే అంటాయని కేటీఆర్ పేర్కొన్నారు. అత్యాశతో కూడిన కాంగ్రెస్ ప్రభుత్వం జింకలకు నెలవైన కంచ గచ్చిబౌలి భూములను ధ్వంసం చేసింది. దీంతో ఆ ప్రాంతంలో కుక్కలు విచ్చలవిడిగా సంచరిస్తూ జింకను చంపాయి. కంచ గచ్చిబౌలి మినీ ఫారెస్ట్‌ను రేవంత్ రెడ్డి బుద్ధిహీనంగా ధ్వంసం చేయడం వల్ల విలువైన వృక్ష, జంతుజాలం నష్టపోయింది అని కేటీఆర్ పేర్కొన్నారు. వన్యప్రాణుల

వివరాలు 2లో

## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా
# ఎన్. గౌతంరావు

- ఈనెల 23న పోలింగ్..25 ఫలితాలు



**హైదరాబాద్, ఏప్రిల్ 04:** హైదరాబాద్ స్థానిక సంస్థల కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థి పేరును పార్టీ అధిష్టానం శుక్రవారం ప్రకటించింది. ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్.గౌతం రావు పేరును ఖరారు చేసింది బీజేపీ హైకమాండ్. ఇక్కడ ప్రాతినిధ్యం వహిస్తున్న ఎమ్మెల్సీ ఎం.ఎస్ ప్రభాకర్ పదవీకాలం మే 1తో ముగియనుంది. దీంతో

వివరాలు 2లో

## గ్రూప్-1 అభ్యర్థులకు సుప్రీంకోర్టు శుభవార్త



**న్యూఢిల్లీ:** గ్రూప్-1 అభ్యర్థులకు సర్వోన్నత న్యాయస్థానం శుభవార్తను అందించింది. 2022లో దివ్యాంగుల రిజర్వేషన్లకు సంబంధించి జారీ చేసిన జివో 55కు సవరణ తీసుకొస్తూ.. ఫిబ్రవరి 8వ తేదీన తెలంగాణ ప్రభుత్వం జివో 29ని తీసుకువచ్చిన విషయం తెలిసిందే. దీనిని రద్దు చేయాలని.. గ్రూప్-1 అభ్యర్థులు సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. తాజాగా దీనిపై విచారణ చేపట్టిన సుప్రీం కోర్టు జివో 29 చెల్లుబాటు పిటిషన్‌ను కొట్టి వేసింది. దీంతో గ్రూప్-1 నియామకాలకు అడ్డంకి తొలగిపోయింది. ఇప్పటికే టిజిపిఎస్‌సి గ్రూప్-1 జనరల్ ర్యాంకులను విడుదల చేసిన విషయం తెలిసిందే. త్వరలోనే 1:2 నిష్పత్తిలో సర్టిఫికేట్ల పరిశీలన జరుగనుంది.

## వక్ఫ్ బిల్లు రాజ్యాంగబద్ధతను
# సవాల్ చేస్తాం



## హిందువుల రక్షణపై దృష్టి పెట్టండి

(మొదటి పేజీ తరువాయి)

శాంతియుత, ప్రగతిశీల, సమ్మిళిత బంగ్లాదేశ్‌కు భారతదేశం మద్దతు ఇస్తుందని ప్రధాని మోదీ పునరుద్ఘాటించారు. బంగ్లాదేశ్‌తో సానుకూల మరియు నిర్మాణాత్మక సంబంధాన్ని ఏర్పరచుకోవాలనే భారతదేశం ఆకాంక్షను ప్రొఫెసర్ యూనస్ నొక్కిచెప్పారని మిస్రి అన్నారు. సరిహద్దు భద్రతపై ఇద్దరు నేతలు చర్చించారు. అక్రమ చొరబాటు-లను నిరోధించడానికి చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని ప్రధాని మోడీ చెప్పారు. బంగ్లాదేశ్ లోని హిందువులు సహా మైనారిటీ-ల భద్రతపై ప్రధాని తన ఆందోళన వ్యక్తం చేసినట్లు- మిస్రీ వెల్లడించారు.

## వికసిత్ భారత్‌యూత్‌లో తెలుగు అమ్మాయి ప్రతిభ

**- కేంద్ర మంత్రి చేతులమీదుగా అవార్డు ప్రదానం**



**అమరావతి,ఏప్రిల్ 04:** వికసిత్ భారత్ యూత్ పార్లమెంట్‌లో తెలుగు యువత ప్రతిభ చాటారు. బెస్ట్ యూత్ పార్లమెంటేరియన్ అవార్డును వి. లాస్యప్రియ సాధించారు. ప్రశ్నోత్తరాల సమయంలో ఉత్తమ సమాధానం ఇచ్చినందుకు ఈ అవార్డు గెలుచుకున్నారు. "వన్ నేషన్ - వన్ ఎలక్షన్" అంశంపై అడిగిన ప్రశ్నకు లాస్యప్రియ సమాధానం ఇచ్చారు. యూనివర్సిటీ ఆఫ్ హైదరాబాద్‌లో ఎంఏ (పొలిటికల్ సైన్స్)ను లాస్యప్రియ చదువుకుంటున్నారు. యూత్ పార్లమెంట్‌కు ప్రతి రాష్ట్రం నుంచి ముగ్గురిని కేంద్ర యువజన వ్యవహారాల శాఖ ఎంపిక చేసింది. ఏపీ నుంచి లాస్యప్రియతో పాటు జ్యోత్స్న అర్ధాకుల, ఎం. శివాని లహరి ఎంపికయ్యారు. ఏప్రిల్ 2వ తేదీ నుంచి 3వ తేదీ వరకు యూత్ పార్లమెంట్ ఈవెంట్ ఢిల్లీలో జరిగింది.


## బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్. గౌతంరావు

(మొదటి పేజీ తరువాయి)

కొత్త ఎమ్మెల్సీ ఎన్నికకు ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికకు మార్చి 24న కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. శుక్రవారం నామినేషన్ల స్వీకరణకు చివరి తేదీ. దీంతో బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా గౌతం రావు పేరును ఖరారు చేసింది హైకమాండ్. మరికాసేపట్లో గౌతం రావు నామినేషన్ దాఖలు చేయనున్నారు. ఏప్రిల్ 7న నామినేషన్ల పరిశీలన ప్రక్రియ జరుగనుండగా.. ఏప్రిల్ 9 నామినేషన్ల ఉపసంహరణకు చివరి తేదీ. ఇక ఏప్రిల్ 23న పోలింగ్ జరుగనుంది. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. ఏప్రిల్ 25న ఫలితాలను ప్రకటించనున్నారు. హైదరాబాద్ స్థానిక సంస్థల నియోజవర్గం ఎమ్మెల్సీ ఎన్నికకు షెడ్యూల్ విడుదల కావడంతో కోడ్ అమలులోకి వచ్చింది.

## జింకలపై కుక్కల దాడి ఎంతో కలిచివేసింది

(మొదటి పేజీ తరువాయి)



ఈ దారుణ హత్యపై దృష్టి సారించాలని సుప్రీంకోర్టును అభ్యర్థిస్తు న్నట్లు కేటీఆర్ తెలిపారు. కంచ గచ్చిబౌలిలో 100 ఎకరాల్లో చెట్లను నరికివేయడంతో.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సౌత్ క్యాంపస్ హాస్టల్ వైపు జింక వచ్చింది. జింకను చూసిన కుక్కలు మొరుగుతూ.. దానిపై విచక్షణారహితంగా దాడికి పాల్పడ్డాయి. కుక్కల దాడిలో తీవ్రంగా గాయపడిన జింకను హెచ్‌సీయూ విద్యార్థులు, సెక్యూరిటీ సిబ్బంది.. వెటర్నరీ ఆస్పత్రికి తరలించారు. జింకకు తీవ్ర రక్తస్రావం జరిగింది. దీంతో అది చనిపోయింది. ఇక చాలా జింకలు జనావాసాల్లోకి వస్తున్నాయి. ఆ జింకలను జనాలు చేరదీసి.. వాటికి నీళ్లను అందిస్తున్నారు. మూడు రోజుల్లో 100 ఎకరాల్లో పచ్చని చెట్లను నరికివేయడంతో రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై జనాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పర్యావరణానికి ముప్పు

# వక్ఫ్ బిల్లుకు పార్లమెంట్ ఆమోదం

- రాజ్యసభలోనూ బిల్లు ఆమోదం
- అధికార, విపక్షాల మధ్య వాగ్యుద్ధం
- ఇది ముస్లిం, రాజ్యాంగ వ్యతిరేక బిల్లు అని ప్రతిపక్షాల ఆగ్రహం
- బిల్లుతో లౌకిక స్ఫూర్తికి విఘాతం
- తక్షణమే ఉపసంహరించుకోవాలి
- బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్ రెడ్డి



**న్యూఢిల్లీ/హైదరాబాద్, ఏప్రిల్ 4 :** దాదాపు 13 గంటల పాటు సుదీర్ఘ చర్చ అనంతరం రాజ్యసభ ఆమోదం తెలియజేయడంతో వివాదాస్పద వక్ఫ్ సవరణ బిల్లు- 2025 శుక్రవారం పార్లమెంట్ ఆమోదం పొందింది. బిల్లుపై చర్చ సందర్భంగా అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య తీవ్రస్థాయిలో వాద ప్రతివాదనలు జరిగాయి. ప్రతిపక్షాలు దీన్ని ముస్లిం వ్యతిరేక, రాజ్యాంగ వ్యతిరేక బిల్లుగా అభివర్ణించాయి. ముస్లింలకు చెందిన ఆస్తులను చేజిక్కించుకుని వాటిని కార్పొరేషన్లకు అప్పగించాలన్న లక్ష్యంతోనే ప్రభుత్వం ఈ బిల్లును తీసుకువచ్చిందని ఆరోపించాయి. బిల్లుతో లౌకిక, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలుగుతుందని, తక్షణమే బిల్లును ఉపసంహరించుకోవాలని బీఆర్ఎస్ ఎంపీ కేఆర్ సురేశ్‌రెడ్డి డిమాండ్ చేశారు. దురుద్దేశంతోనే ప్రభుత్వం ఈ బిల్లును తీసుకువచ్చిందని, దీన్ని ఉపసంహరించాలని కాంగ్రెస్, టీఎంసీ, డీఎంకే, ఆప్, శివసేన(యూబీటీ)తోపాటు, ఇతర ప్రతిపక్షాలు డిమాండు చేశాయి. 128 మంది సభ్యులు అనుకూలంగా, 95 మంది సభ్యులు వ్యతిరేకంగా ఓటు వేయడంతో రాజ్యసభలో బిల్లు ఆమోదం పొందింది. గురువారమే ఈ బిల్లును లోక్‌సభ ఆమోదించింది. ముసల్మాన్ వక్ఫ్ (రద్దు) బిల్లు, 2025కి కూడా రాజ్యసభ శుక్రవారం ఆమోదం తెలిపింది. **కొద్దిమంది ముస్లిమేతరులు ఉన్నంత మాత్రాన..** బిల్లుపై చర్చ సందర్భంగా మైనారిటీ వ్యవహారాల మంత్రి కిరణ్ రిజిజు ప్రసంగిస్తూ కాంగ్రెస్, ఇతర ప్రతిపక్షాలు బిల్లుపై ముస్లిం సమాజాన్ని భయపెడుతున్నాయని ఆరోపించారు. సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్ లక్ష్యంతో అన్ని వర్గాల కోసం ప్రభుత్వం పనిచేస్తోందని ఆయన తెలిపారు. వక్ఫ్ బోర్డు ఓ చట్టబద్ధ సంస్థని, అన్ని ప్రభుత్వ సంస్థల మాదిరిగానే అది కూడా లౌకికవాదంతో పనిచేయాలని ఆయన అన్నారు. వక్ఫ్ బోర్డులో కొద్ది మంది ముస్లిమేతరులు ఉన్నంత మాత్రాన బోర్డు నిర్ణయాల్లో మార్పులు జరగబోవని, పైగా వాటికి విలువ చేకూరుతుందని రిజిజు చెప్పారు. ప్రభుత్వం తీసుకువచ్చిన బిల్లులో జేపీసీ, ఇతర భాగస్వాములు చేసిన అనేక సూచనలను చేర్చామని ఆయన తెలిపారు. **వక్ఫ్ బిల్లుపై సుప్రీంకోర్టుకు..** వక్ఫ్ సవరణ బిల్లును సవాలు చేస్తూ ఏఐఎంఐఎం అధ్యక్షుడు, హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ ఎంపీ మొహమ్మద్ జావేద్ శుక్రవారం సుప్రీంకోర్టులో పిటిషన్లు దాఖలు చేశారు. పార్లమెంట్ ఉభయ సభల ఆమోదం పొందిన వక్ఫ్ సవరణ బిల్లు, 2025పై రాష్ట్రపతి సంతకం చేయవలసి ఉంది. ముస్లింలు, ముస్లిం సమాజానికి చెందిన ప్రాథమిక హక్కుల ఉల్లంఘనగా వక్ఫ్ బిల్లులోని నిబంధనలను ఒవైసీ తన పిటిషన్‌లో అభివర్ణించారు. **పార్లమెంట్ నిరవధిక వాయిదా...** బడ్జెట్ సమావేశాలకు తెరదించుతూ పార్లమెంట్ ఉభయ సభలు శుక్రవారం నిరవధికంగా వాయిదా పడ్డాయి. జనవరి 31న ప్రారంభమైన బడ్జెట్ సమావేశాలు శుక్రవారంతో ముగిశాయి. **మత సామరస్యానికి ప్రతీక తెలంగాణ : సురేశ్‌రెడ్డి,,,** వక్ఫ్ బిల్లుపై దేశ వ్యాప్తంగా ఆందోళన వ్యక్తమవుతున్నదని రాజ్యసభలో బీఆర్ఎస్ పక్ష నేత, ఎంపీ సురేశ్‌రెడ్డి చెప్పారు. ఈ బిల్లు కొన్ని వర్గాలకు నష్టం చేస్తుందన్నారు. బిల్లుపై చర్చలో ఆయన మాట్లాడుతూ.. మైనార్టీ అభివృద్ధి ముసుగులో ఒక వర్గాన్ని ఏకం చేసే కుట్రకు కేంద్రం తెరలేపిందన్నారు. ఈ బిల్లుపై దేశంలోని ఉత్తర, దక్షిణ, తూర్పు, పడమర ప్రాంతాల్లోని వక్ఫ్ బోర్డు బాధ్యులను చర్చలకు పిలిచి వారి అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు బిల్లులో సంస్కరణలు చేయాలని సూచించారు. లేకపోతే భారత లౌకిక, ప్రజాస్వామ్య స్ఫూర్తికి విఘాతం కలుగుతుందన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో అప్పటి ఓ సీఎం సర్వే నిర్వహించి విద్యుత్తు, దేవాదాయ శాఖల్లో తీవ్రమైన అవినీతి ఉందని గుర్తించారని తెలిపారు. తదనంతరం అవినీతిని అరికట్టేందుకు పాలనా పరమైన సంస్కరణలు తెచ్చారని చెప్పారు. అదే తరహాలో మైనార్టీల్లో కూడా సంస్కరణలు తేవాలని ఆశిస్తున్నారన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రంగా ఏర్పడితే ముస్లింల జనాభా అధికంగా ఉండే ప్రాంతాల్లో మత ఘర్షణలు, అల్లర్లు జరుగుతాయని అప్పటి సీమాంధ్ర పాలకులు చెప్పారన్నారు. అయితే కేసీఆర్ నాయకత్వంలో పదేండ్లలో ఒక్కటంటే ఒక్క మత ఘర్షణ జరగలేదని, తెలంగాణ లౌకికంగా, ప్రజాస్వామికంగా ఫరిఢవిల్లిందని చెప్పారు. తెలంగాణ కోసం హిందువులు, ముస్లింలు ఏకమై పోరాడినట్లు గుర్తు చేశారు. తెలంగాణలో దర్గాలకు ముస్లింలు 45 శాతం మంది వెళ్తే.. హిందువులు 55 శాతం మంది వెళ్తారని తెలిపారు. తమ పిల్లలకు పెండ్లిళ్లు కావాలని ప్రార్థిస్తుంటారని పేర్కొన్నారు. ఇప్పుడు వక్ఫ్ బిల్లు తేవడం ద్వారా హిందూ ముస్లింల మధ్య ఐక్యత దెబ్బతింటుందని ఆందోళన వ్యక్తం చేశారు. గతంలో ముస్లింల దర్గాలకు హిందువులే సాదా బైనామాపై స్థలాలను రాసిచ్చేవారని చెప్పారు. అదానీ వంటి పారిశ్రామిక వేత్తలు దర్గాలను సందర్శిస్తే.. వారిచ్చే విరాళాలతో దర్గాలు అభివృద్ధి చేసే అవకాశం ఉంటుందని, అయితే ఈ వక్ఫ్ బిల్లుతో విరాళాలు ఇచ్చేందుకు వెనుకాడే పరిస్థితి ఉండొచ్చని తెలిపారు. కేంద్రం వెంటనే ఈ వక్ఫ్ బిల్లును ఉపసంహరించుకోవాలని డిమాండ్‌చేశారు.


## దేవుడు భూములు దోచుకుంటే శిక్ష తప్పదు

(మొదటి పేజీ తరువాయి)

వక్ఫ్ సవరణ బిల్లును చట్టవిరుద్ధమైనదిగా పేర్కొన్న ప్రతిపక్షాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ బిల్లులో ముస్లిమేతరుల ప్రమేయం ఎంత మాత్రం లేదని స్పష్టం చేశారు. ముస్లింల హక్కులను హరిస్తామన్న ప్రతిపక్షాల ఆరోపణల నూ ఖండించారు. ముస్లింల్లోని అన్ని తెగల వారి హక్కులను పరిరక్షించేందుకే ఈ బిల్లును తీసుకొచ్చినట్లు చెప్పారు. ఈ బిల్లుతో వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో పారదర్శకతతో పాటు జవా బుదారీతనం పెరుగుతుందన్నారు. "బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టేముందు మేం రాష్ట్ర ప్రభుత్వాలు, మైనారిటీ కమిషన్లు, వక్ఫ్ బోర్డులతో సంప్రదింపులు జరిపాం. బిల్లు పరిశీలనకు జేపీసీని ఏర్పాటు చేశాం. సుదీర్ఘ చర్చ అనంతరం లోక్‌సభ ఈ బిల్లును ఆమోదించింది" అని రిజిజు చెప్పారు. ప్రస్తుతం దేశంలో 8.72 లక్షల వక్ఫ్ ఆస్తు లు ఉన్నాయన్నారు. 2006లో 4.9 లక్షల వక్ఫ్ ఆస్తు ల ద్వారా రూ.12 వేల కోట్ల ఆదాయం వస్తుందని సచార్ కమిటీ అంచనా వేసిందని, అంటే ప్రస్తుతం ఆయా ఆస్తుల ద్వారా ఎంత ఆదాయం వస్తుందో ఊహించుకోవచ్చని తెలిపారు. వక్ఫ్ బోర్డు ఆస్తుల నిర్వహణలో లోపాలను, దుర్వినియోగాన్ని అడ్డుకునేందుకే ఈ సవరణ బిల్లును తెచ్చినట్లు చెప్పారు. కొన్ని రాజకీయ పార్టీలు ఓటు బ్యాంకు రాజకీయాల కోసం అసత్యాలు ప్రచారం చేస్తున్నాయని, వక్ఫ్ ఆస్తులన్నీ ముస్లింలకు మాత్రమే చెందుతాయని స్పష్టంచేశారు. ఈ బిల్లుపై దేశవ్యాప్తంగా 284 సంస్థలు తమ అభిప్రాయాలను తెలిపాయని, కోటి మందికి పైగా ప్రజలు వినతిపత్రాలు అందించారని వెల్లడించారు. అందరితో సంప్రదింపులు జరిపిన తర్వాతే మైనారిటీ వ్యవహారాల శాఖ ఈ సవరణ బిల్లును రూపొందించిందని రిజిజు స్పష్టం చేశారు. సభ్యులందరూ బిల్లుకు మద్దతు తెలుపుతారని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కాంగ్రెస్ సభ్యుడు సయ్యద్ నజీర్ మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం విద్వేషాలు రెచ్చగొట్టి, మతపరమైన ఏకీకరణ కోసం ప్రయత్నిస్తోందని ఆరోపించారు. అబద్ధాల ఆధారం గా సవరణ బిల్లును రూపొందించారని, ఆరు నెలలుగా బీజేపీ వక్ఫ్ బిల్లుపై దుష్ప్రచారం చేసిందని ధ్వజమెత్తారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనిక నాయకత్వంలో.. ఎన్డీయే పరిపాలన దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడానికి తన నిబద్ధతను మరోసారి నిరూపించుకుందన్నారు. సంవత్సరాలుగా, వక్ఫ్ బోర్డుల కార్యకలాపాల గురించి తీవ్రమైన ఆందోళనలు ఉన్నాయన్నారు. వక్ఫ్ బోర్డు సవాళ్లను పరిష్కరించడం, పారదర్శకతను పెంచడం, వక్ఫ్ ప్రయోజనాలు పేద ముస్లింలకు చేరేలా చూడటం, ముస్లిం మహిళలకు బోర్డులో ప్రాతినిధ్యం కల్పించడం వైపు ఈ సవరణ ఒక ముఖ్యమైన అడుగు అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ బిల్లుపై ఏకపక్ష నిర్ణయం కాకుండా, ఈ బిల్లును లోక్‌సభలో దాదాపు 12 గంటలు, అలాగే రాజ్యసభలో దాదాపు 14 గంటలు పూర్తిగా చర్చలు జరిగాయని, ప్రతిపక్షాలు లేవనెత్తిన ప్రతి ఆందోళనను పరిష్కరించారని, ప్రతి ప్రశ్నకు సమాధానం ఇచ్చారని పవన్ కల్యాణ్ అన్నారు. బాధ్యతాయుతమైన, రాజ్యాంగబద్ధమైన ప్రభుత్వం ఇలా పనిచేస్తుందని వ్యాఖ్యానించారు. ఈ ముఖ్యమైన బిల్లును ప్రవేశపెట్టడంలో.. మార్గనిర్దేశం చేయడంలో నాయకత్వం వహించినందుకు పార్లమెంటరీ వ్యవహారాలు, మైనారిటీ వ్యవహారాల సంక్షేమ మంత్రి కిరణ్ రిజిజు, హోం మంత్రి అమిత్ షా.. రాజ్యసభలో ఎన్డీయే నాయకుడు జేపీ నడ్డాలకు తాను హృదయపూర్వకంగా కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు. కొత్త చట్టం కేవలం చట్టం కంటే ఎక్కువని.. ఇది ఒక నైతిక వైఖరి అని అన్నారు. ఇది పవిత్ర ఆస్తులను రక్షించడం, వక్ఫ్ బోర్డును బలోపేతం చేయడం, న్యాయమని, న్యాయానికి ఎన్డీయే ప్రభుత్వం నిబద్ధతను ప్రదర్శించడం గొప్ప విషయమని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. కాగా వక్ఫ్ సవరణ బిల్లును రాజ్యసభ ఆమోదించింది. సుదీర్ఘ చర్చ అనంతరం గురువారం అర్ధరాత్రి దాటాక సభ మూజువాణి ఓటుతో ఆమోదం తెలిపింది. ఈ బిల్లును బుధవారం అర్ధరాత్రి దాటాక లోక్‌సభ ఆమోదించిన సంగతి తెలిసిందే. లోక్‌సభలో 288-232 ఓట్లతో బిల్లుకు ఆమోదం లభించింది.

## వక్ఫ్ బిల్లు రాజ్యాంగబద్ధతను సవాల్ చేస్తాం


**న్యూఢిల్లీ :** పార్లమెంట్ ఆమోదించిన వక్ఫ్ (సవరణ) బిల్లు 2025 రాజ్యాంగబద్ధతను తాము 'అతి త్వరలో' సుప్రీం కోర్టులో సవాల్ చేస్తామని కాంగ్రెస్ పార్టీ శుక్రవారం ప్రకటించింది. రాజ్యాంగంలో పొందుపరచిన సూత్రాలు, నిబంధనలు, పద్ధతులపై మోడీ ప్రభుత్వ 'దాడులు' అన్నిటినీ తాము ప్రతిఘటిస్తూనే ఉంటామని కూడా ప్రతిపక్షం తెలియజేసింది. రాజ్యసభ 13 గంటలకు పైగా చర్చ అనంతరం ఆ వివాదాస్పద చట్టాన్ని ఆమోదించిన తరువాత బిల్లుకు శుక్రవారం తెల్లవారు జామున పార్లమెంట్ ఆమోద ముద్ర లభించినట్లు అయింది. 'వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును మైనారిటీలనే వేధించేందుకు తీసుకువచ్చారన్న భావన కలిగేలా బిల్లుకు సంబంధించి దేశంలో వాతావరణం నెలకొన్నది. లోక్‌సభలో రాత్రి బాగా పొద్దుపోయిన తరువాత బిల్లును ఆమోదించినప్పుడు అనుకూలంగా 288 వోట్లు, వ్యతిరేకంగా 232 వోట్లు వచ్చాయి. ఇది ఎలా సంభవించింది? అంటే బిల్లులో అనేక లోపాలు ఉన్నాయన్న మాట' అని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే 'ఎక్స్'లో హిందీ పోస్ట్‌లో పేర్కొన్నారు. వివిధ పార్టీల నుంచి వ్యతిరేకత ఉన్నప్పటికీ బిల్లును నిరంకుశంగా తీసుకువచ్చారని దీని నుంచి ఎవరైనా ఊహించవచ్చునని ఆయన అన్నారు. 'ఈ 'బలమే సరైనది'



అనేది ఎవ్వరికీ మంచిది కాబోదు' అని ఖర్గే వ్యాఖ్యానించారు. 'వక్ఫ్ (సవరణ) బిల్లు రాజ్యాంగబద్ధతను ఐఎన్‌సి సుప్రీం కోర్టులో అతి త్వరలో సవాల్ చేస్తుంది' అని ఎఐసిసి ప్రధాన కార్యదర్శి సంస్థాగత ఇన్‌చార్జి జైరామ్ రమేష్ 'ఎక్స్' పోస్ట్‌లో తెలియజేశారు. 'భారత రాజ్యాంగంలో పొందుపరచిన సూత్రాలు, నిబంధనలు, పద్ధతులపై మోడీ ప్రభుత్వ దాడులు అన్నిటినీ మేము ప్రతిఘటిస్తూనే ఉంటాం' అని రమేష్ తెలిపారు. వక్ఫ్ బిల్లుపై రాజ్యసభలో చర్చలో ప్రతిపక్షాల నుంచి తీవ్ర స్థాయిలో అభ్యంతరాలు వ్యక్తమయ్యాయి. ప్రతిపక్షాలు బిల్లును 'ముస్లిం వ్యతిరేకం'గాను, 'రాజ్యాంగవిరుద్ధమైనది'గాను పేర్కొన్నాయి. కాగా, ప్రభుత్వం బిల్లును మైనారిటీ సమాజానికి లబ్ధి చేకూర్చే 'చరిత్రాత్మక సంస్కరణ'గా అభివర్ణించింది. రాజ్యసభలో బిల్లుకు అనుకూలంగా 128 మంది సభ్యులు, వ్యతిరేకంగా 95 మంది వోటు వేయగా బిల్లుకు ఆమోదం లభించింది. బిల్లును గురువారం తెల్లవారుజామున లోక్‌సభ 288232 తేడాతో ఆమోదించింది.

## శ్రీరామనవమి శోభాయాత్రకు భారీ బందోబస్తు

(మొదటి పేజీ తరువాయి)



అధికారులతో సీతారాంబాగ్‌లోని ద్రౌపది గార్డెన్‌లో నిర్వహించి న సమన్వయ సమావేశంలో సీపీ సీవీ ఆనంద్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా సీపీ మాట్లాడుతూ.. శోభాయాత్ర సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరుగకు ండా 20 వేల మంది పోలీసులతో పటిష్ట బందో బస్తు ఏర్పాట్లు చేశామని తెలిపారు. యాత్రలో షీటీమ్స్, సీసీఎస్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో పూర్తిస్థాయిలో నిఘా ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్రను డ్రోన్‌లు, సీసీ కెమెరాలతో కమాండ్ కంట్రోల్ రూము నుంచి పర్యవేక్షిస్తామని తెలిపారు. సీతారాంబాగ్ నుంచి హను మాన్ వ్యాయామశాల వరకు కొనసాగుతున్న శ్రీరామ నవమి శోభా యాత్రలో విగ్రహాల ఎత్తు గురించి జాగ్రత్తలు తీసుకోవడంతోపాటు, ప్రశాంతంగా జరిగేలా పోలీసులకు సహకరించాలని కోరారు. యాత్రను మధ్యాహ్నం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని, గత అనుభవాలను దృష్టిలో పెట్టుకొని ముందస్తుగా ట్రయల్ రన్ చేపట్టాలని నిర్వాహకులకు సూచించారు. నిర్వాహకులు డ్రోన్లను వినియోగించేందుకు ముందస్తు అనుమతులు తీసుకోవాలన్నారు. పెద్ద శబ్దాలతో డీజే వినియోగించడం వల్ల ప్రజలకు ఇబ్బందులు తలెత్తుతున్న దృష్ట్యా, సౌండ్ సిస్టం వినియోగించుకోవాలని నిర్వాహకులకు సీపీ సూచించారు. శోభా యాత్ర ప్రశాంతంగా ముగిసేలా వివిధ శాఖల అధికారులతో సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జీహెచ్‌ఎంసీ అడిషనల్ కమిషనర్ మాట్లాడుతూ.. శోభా యాత్రలో ఇబ్బందలు తలెత్తకుండా రోడ్ల మరమ్మతు, లైటింగ్, వసతులు ఏర్పాటు- చేస్తున్నామని తెలిపారు. మంగళ్‌హాట్ నుంచి పురానాపూల్, జుమ్మేరాత్ బజార్, సిద్ది అంబర్ బజార్, అఫ్జల్‌గంజ్, గౌలిగూడ, కోఠి, ఆంధ్రాబ్యాంక్ చౌరస్తా మీదుగా హనుమాన్ వ్యాయామశాల వరకు ఓపెన్ టాప్ జీప్‌లో ప్రయాణిస్తూ రూట్‌ను

## పలువురికి మాజీ మంత్రి, మాజీ నిరంజన్ రెడ్డి, పరామర్శ



**వనపర్తి జిల్లా4 మన ప్రజా ప్రతినిధి:** పెద్దమందడి మండలం, అమ్మపల్లె గ్రామ మాజీ సర్పంచ్ విట్టా.పుల్లారెడ్డి ఇటీవల మరణించారు.విషయం తెలిసిన మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి, వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా ఎస్.నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ, పుల్లారెడ్డి సుదీర్ఘకాలం గ్రామ సర్పంచిగా గ్రామానికి సేవలు అందించారని అటువంటి సేవాభావం కలిగిన నాయకుణ్ణి కోల్పోవడం దురదృష్టకరం అని అన్నారు. అదేవిధంగా మదిగట్ల గ్రామములో అనారోగ్యం (పక్షవాతం)తో బాధపడుతున్న ఉద్యమకారుడు శాంతిరెడ్డి గారిని పరామర్శించి ధైర్యం చెప్పారు.అనంతరం బి.ఆర్.ఎస్ నాయకులు ప్రసాద్ సాగర్ గృహ ప్రవేశంలో పాల్గొని ప్రసాద్ నూతనంగా కొన్న కోడెలను (ఎద్దులు)తిలకించి అభినం దించారు. నిరంజన్ రెడ్డి గారి వెంట మాజీ జడ్పీటీసీ కె.రఘుపతి రెడ్డి, విట్ట శ్రీనివాస్ రెడ్డి, బుచ్చిలింగం, కుమార్ యాదవ్, శివారెడ్డి, రఘువర్ధన్ రెడ్డి శ్రీనివాస్ యాదవ్ తదితరులు ఉన్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే



**వనపర్తి జిల్లా4 మన ప్రజా ప్రతినిధి:**గోపాల్ పేట్ మండలం, ఏదుట్ల గ్రామంలోని శివాలయంలో, నూతనంగా ఏర్పాటు చేసిన ధ్వజస్తంభ ప్రతిష్ట కార్యక్రమానికి వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన శివుడికి ప్రత్యేక పూజలు చేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన ద్వజ స్తంభం వద్ద కొబ్బరికాయలు కొట్టి నైవేద్యం సమర్పించిన ఎమ్మెల్యే ప్రత్యేక హారతులు ఇచ్చి పూజలు చేశారు.అనంతరం అన్నదాన కార్యక్రమంలో పాల్గొని భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ సత్య శీలా రెడ్డి, జయపాల్ రెడ్డి, వెల్టూరు మాజీ (ప్రస్తుత) సర్పంచ్ ఆర్.శ్రీనివాస్ రెడ్డి, నాగిరెడ్డి, కొంకి వెంకటేష్,సురేష్ గౌడ్,రాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సన్న బియ్యంతో పేదింట్లో సంతోషం

### తూముకుంట నర్సారెడ్డి



**మన ప్రజా ప్రతినిధి కొండపాక/కుకునూరు పల్లి మండల్ :**చిన్న కిష్టాపూర్ గ్రామంలో రేషన్ షాపుల్లో ఇస్తున్న సన్న బియ్యంతో సంతోషం వ్యక్తం అవుతుందని కాంగ్రెస్ పార్టీ గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి అన్నారు. శుక్రవారం వివిధ గ్రామాల్లో సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ.. పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని పేదలకు కడుపునిండా అన్నం పెట్టడమే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి రేషన్ కార్డుల ద్వారా పేదలకు సన్నబియ్యం పంపిణీ శ్రీకారం చుట్టారన్నారు,కాంగ్రెస్ తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కుకునూరుపల్లి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వీరుపాక శ్రీనివాస్ రెడ్డి, ఇంచార్జ్ కోఆర్డినేటర్ గజవెల్లి సుదర్శన్ తోపాటు వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎస్ ఆర్ యూనివర్సిటీ ఎల్లాపూర్ లో కంటి పరీక్ష శిబిరం

### ఎన్ఎస్ఎస్ స్పెషల్ క్యాంప్




**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ 65వ డివిజన్ ఎస్ ఆర్ యూనివర్సిటీ వారి ఎన్ ఎస్ ఎస్ స్పెషల్ క్యాంపు (ఏప్రిల్ 1నుండి7)లో భాగంగా 4 వరోజు శుక్రవారం ఎల్లాపూర్ గ్రామంలోనీ జడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాలలో శరత్ హాస్పిటల్ సహకారంతో కంటి పరీక్ష నిర్వంచారు. గ్రామీణ ప్రాంత ప్రజల్లో కంటి ఆరోగ్యం పై అవగాహన కల్పించడం, ప్రాథమిక కంటి పరీక్ష సేవలు అందించడం శిబిరం ముఖ్య ఉద్దేశం అని ఎన్ ఎస్ ఎస్ కో.. ఆర్డినేటర్ డా. కె. రవీందర్ అన్నారు. జడ్ పి హెచ్ఎస్, ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో నీ విద్యార్థులు ఆలాగే ఎల్లాపూర్ గ్రామస్థులు సక్రియంగా పాల్గొన్నారు. ఎన్ ఎస్ ఎస్ స్వచ్ఛంద సేవకుల సమర్పణతో ఈ కార్యక్రమం విజయ వంతంగా జరిగిందని ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న డా. కె. రవీందర్ అన్నారు.ఈ కార్యక్రమానికి హాజరైన జడ్ పి హెచ్ ఎస్ ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్ల. సంపత్ ను, స్వచ్ఛంద సేవకుల కృషిని, శరత్ హాస్పిటల్ అందించిన మద్దతును ఎన్ ఎస్ ఎస్ కో.. ఆర్డినేటర్ డా. కె. రవీందర్ అభినందించారు.

# రేవంత్ సర్కార్ పై మాజీ మంత్రి జగదీశ్ రెడ్డి విమర్శించారు

**నేరేడుచర్ల (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**నేరేడుచర్ల మండలం మేడారం గ్రామంలో పత్రికా ప్రతినిధుల సమావేశంలో మాజీ మంత్రివర్యులు, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి ప్రభుత్వ తీరుపై హాట్ కామెంట్ చేశారు – కాంగ్రెస్ ప్రభుత్వం రైతులని నట్టేట ముంచింది బోనస్ ఇస్తామంటూ కాంగ్రెస్ బోగస్ మాటలు చెప్పింది రాష్ట్రంలో ఒక్క వరి గింజకు కూడా బోనస్ పడలేదని తెలంగాణకి ఊపిరి అయిన హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో రాత్రికి రాత్రే విధ్వంసం సృష్టిస్తున్నారని కెసిఆర్ 10 ఏళ్లలో 7.5% గ్రీనరీ పెంచితే రేవంత్ ఒక్క రాత్రిలోనే 100 ఎకరాల్లో చెట్లని సమూలంగా తీసేశాడని దీనిపై ప్రశ్నిస్తే విద్యార్థులు అని చూడకుండా ఈడ్చు కెళ్లారని, రైతుబంధు పడలేదు, రుణమాఫీ చేయలేదు, బోనస్



జాడే లేదు ఇదా రైతు పట్ల మీకున్న విజ్ఞత అని ఆయన రేవంత్ రెడ్డి విమర్శనాస్త్రాలు కురిపించారు.ఇట్టి కార్య క్రమంలో నేరేడుచర్ల బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు అరిబండి సురేష్ బాబు,డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి,హుజూర్నగర్ మాజీ జెడ్పిటిసి కొప్పుల సైదిరెడ్డి హుజూర్నగర్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ కడియం వెంకట్‌రెడ్డి సీనియర్ నాయకులు చెన్నబోయిన సైదులు, నేరేడుచర్ల మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి యల్లబోయిన లింగయ్య యాదవ్, శ్రీహరి , మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఇంజమూరి యశోద రాములు ,సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి,చిత్తలూరి సైదులు, అనంతు శ్రీనివాస్ గౌడ్ ముఖ్య కార్యకర్తలు అందరూ పాల్గొన్నారు

# ఈనెల 12 న జరిగే వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

### జిల్లా ప్రధాన కార్యదర్శి ధనుంజయ నాయుడు విజ్ఞప్తి

**పెన్ పహాడ్ ( మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**ఈనెల 12వ తేదీన అనంతగిరి మండల కేంద్రంలో జరగనున్న తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నాలుగవ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ్ల ధనుంజయ నాయుడు విజ్ఞప్తి చేశారు శుక్రవారం నాడు ఆయన పెన్ పహాడ్ మండల కేంద్రంలో రైతు సంఘం జిల్లా గౌరవ అధ్యక్షుడు మూరగుండ్ల లక్ష్మయ్య, గీతా పరివారాల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి తోట్ల ప్రభాకర్, బీసీ హక్కుల సాధన సమితి జిల్లా నాయకులు ఖమ్మం పాటి రాముతో కలిసి పాత్రికేయులతో మాట్లాడుతూ దేశం మొత్తంలో అత్యంత దయనీయ స్థితి లో జీవించేది ఉపాధి కూలీలు మాత్రమేనని, వారికి జీవిత భద్రత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందని సంవత్సరానికి 200 రోజుల పని కల్పించి రోజుకు 700 రూపాయల వేతనం కల్పించాలని



వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నప్పటికీ కేంద్ర ప్రభుత్వానికి చీమకుట్టి నట్టయినా లేదని ఇటీవల కాలంలో కేవలం ?7 రూపాయల కూలి పెంచి ఉపాధి కూలీలను అవమానపరిచారనివారు అన్నారు.పార్లమెంటు సభ్యుల.... మాజీ పార్లమెంట్ సభ్యుల జీతభత్యాలను వేలాది రూపాయలుగా పెంచి లక్షలాది రూపాయలు ప్రజాధనాన్ని జీతం రూపంలో ఇతర అలవెన్స్ రూపంలో అందుకుంటున్నారని కానీ ఉపాధి కూలీలకు మాత్రం మొండి చెయ్యి చూపుతున్నారని, ఉపాధి కూలీలు పని చేసే చోట అన్ని రకాలు సౌకర్యాలు కల్పించాల్సి ఉన్నప్పటికీ ఎలాంటి సౌకర్యాలు లేకుండా పని చేయిస్తున్నారని ఇంటి వద్ద నుంచి పని ప్రదేశానికి ప్రయాణం ఖర్చులు ప్రభుత్వమే భరించాలని వారికి అవసరమైన పనిముట్లు నీళ్లు ఓఆర్ఎస్ ప్యాకెట్లు మెడికల్ కిట్టు అందుబాటులో ఉంచాలని వారు డిమాండ్ చేశారు వ్యవసాయ కార్మికులు మరియు ఉపాధి కూలీలు అనుభవిస్తున్న ఈతి బాధలను మహాసభలో చర్చించి పోరాట కార్యక్రమాలు రూపొందించనున్నట్లు వారు తెలిపారు 12న అనంతగిరిలో జరిగే మహాసభకు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కలకొండ కాంతయ్య సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్ సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు హాజరవుతారని ఆయన తెలియజేశారు

# భారత భూమాతకు వక్ఫ్ సంకెళ్ల విముక్తి ఘట్టం అద్భుతం పోకల..

**మనప్రజాప్రతినిధి//నేరడుచర్ల:**ఒకే దేశం-ఒకే చట్టంపేరుతో అద్భుత ఆవిష్కరణలకు శ్రీకారం చుట్టి భారత భూమాత సంకెళ్ల బంధ విముక్తి కోసం వక్ఫ్ బోర్డు విషకోరలను పార్లమెంటులో పెకిలించి వేసిన రసవత్తర ఘట్టం చిరస్మరణీయమని భాజపా జిల్లా మాజీ ఉపాధ్యక్షులు పోకల వెంకటేశ్వర్లు శుక్రవారం ఒక పత్రిక ప్రకటనలో తెలిపారువక్ఫ్ చట్టంలో మార్పులు తీసు కొచ్చేందుకు కేంద్రంలోని భారతీయ జనతా ప్రభుత్వం ప్రవేశ పెట్టిన ప్రతిపాదిత సవరణ బిల్లు ఆమోదం పొందిందన్నారు. అబ్దుల్లాలు కాని వాళ్ళ తల మీద ఖాన్ గ్రేస్ పెట్టిన బస్మాసుర హస్తం నుంచి బంధ విముక్తులను చేసిన ఘనత భారతీయ జనతా ప్రభుత్వాన్నిదన్నారు.విపక్షాల విమర్శలను తిప్పుకొడుతూ సంయుక్త పార్లమెంటరీ కమిటీని ఏర్పాటు చేసిందని, ఈ కమిటీ 38 సార్లు సమావేశమై 112 గంటలు చర్చలు జరిపి 286



సంస్థల అభిప్రాయాలను సేకరించి పలు సవరణలు మార్పులతో బుధవారం ఆమోదించిందని తెలిపారు.ఇట్టి వక్ఫ్ బోర్డులోని ఆస్తుల ప్రయోజనాలను పొందేవారి జాబితాలో తొలిసారి పాస్మాండ ముస్లింలు, ముస్లిం మహిళలు, నిరుపేద ముస్లింలకు, అనాథలకు లబ్ది చేకూర్చే విధంగా రూపొందించబడిందన్నారు. భారతదేశ ప్రయోజనాలే లక్ష్యంగా ఆర్టికల్ 370, త్రిబుల్ తలాక్ లాంటి చట్టాలను రద్దు పరచడం గొప్ప విషయం అన్నారు. 500 ఏళ్ల రామ మందిరం కళను సాకారం చేసి, సి,ఎ ఏ,ఏ ను అమలు పరచడం యావత్ జాతికి గర్వకారణం అన్నారు. ఉమ్మడి పౌరస్మృతి, మదర్ సాలా నియంత్రణ, అందరి కీ ఒకేలా జనాభా నియంత్రణ చట్టం,దేవాలయ ప్రార్థన మంది రాల చట్టం రద్దు, రాజ్యాంగంలో అక్రమంగా జొప్పించిన పదాల తొలగింపు లాంటివి చేపట్టి పటిష్ట నవ భారతం నిర్మించాలని కోరారు.

# హానికర ప్లాస్టిక్ ను వాడొద్దు






### సాయి కృప విద్యార్థుల అవగాహన కార్యక్రమం

**మన ప్రజా ప్రతినిధి కొండపాక మండల్:**సాయి కృప విద్యార్థుల చేత కొనసాగి న పరిరక్షణ, సామాజిక అవగాహన కార్యక్రమాలు దుద్దెడ గ్రామంలోని సాయి కృపా విద్యాలయం ప్రిన్సిపల్ వనజ ఆధ్వర్యంలో 5వ తరగతి నుండి 8వ తరగతి లకు చెందిన విద్యార్థులు ప్లాస్టిక్ తయారు చేసిన ప్లేట్లు వాడడం నిషేధన ఆరోగ్యకరమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ప్రిన్సిపల్ వనజ అన్నారు. అనంతరం తమ విద్యార్థిని విద్యార్థులు దుద్దెడ, అంకిరెడ్డిపల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి సలహాలు చూపిస్తూ ప్లాస్టిక్ ని వాటిని వాడడం వల్ల మన ఆరోగ్య కరానికి పర్యావరణానికి ఇలా నష్టం కలుగజేస్తున్నాయో వివరించారు. ఇతర సమస్యలకు చీఫ్ వంటి జంక్ ఫుడ్ తీసుకోవడం ప్రధాన కారణమని వాటిని తినడం మానేసి బదులుగా ఆరోగ్యకరమైన పల్లి, నువ్వులు బెల్లం వంటి పదార్థాలను ఆహారంగా తీసుకోవాలని కోరారు, ఆరోగ్యమే మహాభాగ్యం మహాభాగ్యం మహా భాగ్యమని అందరూ ఆరోగ్యంగా జీవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అడ్మినిస్టేటివ్ ఇంచార్జ్ పంజా రమేష్ యాదవ్, ఉపాధ్యాయుల బృందం నాగరాజ్, అమర్, శైలజ, స్వాతి, రమ్య, తదితరులు పాల్గొన్నారు

# గంజాయి కేసుల్లో మూలాలకు వెళ్ళి నేరస్తులను అరెస్టు చేయాలి

### వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్

**మన ప్రజా ప్రతినిధి ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (సందెల రాజు):**గంజాయి కేసుల్లో రవాణాకు పాల్పడే వ్యక్తులను మాత్రమే కాకుండా గంజాయిని అందించే వారితో పాటు దానిని స్వీకరించే వ్యక్తులను అరెస్టు చేయాల్సి వుంటుందని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు పిలుపు నిచ్చారు. ఫిబ్రవరి నెల సంబంధించి నెలవారి నేర సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. వరంగల్ కమిషనరేట్ చెందిన పోలీస్ అధికారులు పాల్గొన్న ఈ సమీక్షా సమావేశంలో ముందుగా సుధీర్ఘ కాలంగా పెండింగ్ లో వున్న కేసులను సమీక్ష జరిపడంతో పాటు పెండింగ్ గల కారణాలను పోలీస్ కమిషనర్ సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులను అడిగి తెలుసు కోవడంతో పాటు కేసుల పరిష్కారం కోసం అధికారులు తీసుకోవాల్సిన చర్యలను పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రౌడీ షీటర్లను పోలీస్ స్టేషన్ పిలిపించడం కాకుండా, అధికారులు రౌడీ షీటర్లను వ్యక్తిగతం కలుసుకోవడం లేదా పరిసరాల్లో వుండే వారి నుండి రౌడీ షీటర్ ప్రస్తుత స్థితి గతులను అరా తీయాలని, ఆస్తి నేరాలకు సంబంధించి అధికారులు జైలు నుండి విడుదలయ్యే నిందితుల సమాచారాన్ని సేకరించాలని,ఈ ఆస్తి నేరాల్లో పోలీస్ హట్ స్పాట్‌లుగా గుర్తించి,అధికంగా నేరాలు జరిగే ప్రాంతాల్లో ముమ్మర పెట్రోలింగ్ నిర్వహించాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు ముమ్మరంగా నిర్వహించడంతో పాటు, ట్రై సిటి పరిధిలో ట్రాఫిక్ పోలీసులతో పాటు పోలీస్ స్టేషన్ అధికారులు సైతం డ్రంక్ అండ్ డ్రైవ్ తనీఖీలు నిర్వహించాలని పోలీస్ స్టేషన్ వచ్చే ఫిర్యాదులపై స్టేషన్‌లో తప్పనిసరిగా కేసులను నమోదు చేయాలని, ప్రధానంగా ప్రజావాణి నుండి ఫిర్యాదులపై అధికారులు తక్షణమే స్పందించాల్సి వుంటుందని పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు.ఈ సమావేశంలో




డిసిపిలు షేక్ సలీమా, రాజ మహేంద్ర నాయక్, అంకిత్ కుమార్, జనగాం ఏఎస్పీ చైతన్య, ఏ.ఎస్పీ మనాన్‌భట్, అదనపు డిసిపిలు రవి, సురేష్ కుమార్‌తో పాటు ఏసిపిలు, ఇన్స్‌స్పెక్టర్లు, ఎస్.ఐలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ పై పోరాటానికి యువత ముందుకు రావాలి

**...యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ బిక్షపతి**




**నేరేడుచర్ల, (మన ప్రజా ప్రతినిధి దినపత్రిక ):**డ్రగ్స్ మహమ్మారిని అంతమొందించేందుకు చేస్తున్న పోరాటంలో యువత ముందుకు రావాలని తెలంగాణ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో డీఎస్పీ పి. బిక్షపతి అన్నారు. శుక్రవారం పట్టణంలోని స్పందన జూనియర్ కళాశాలలో డ్రగ్స్ పై అవగాహనకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించిన సందర్భంగా మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జూన్ 16న యాంటీ నార్కోటిక్స్ డే సందర్భంగా ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలు కళాశాలలో విద్యార్థులకు అవగాహన ఏర్పాటు చేస్తున్నామని,అన్నారు.విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా కష్టపడి విద్యనభ్యసించాలన్నారు. తాత్కాలిక ఆనందాల కోసం జీవితాన్ని నాశనం చేసుకోవద్దని సూచించారు.రాష్ట్ర వ్యాప్తంగా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జూన్ నెలలో అన్ని కళాశాలలో డ్రగ్స్ కు వ్యతిరేకంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించి అందులో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేయనున్నట్లు తెలిపారు.అంతేకాకుండా ఆ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రాన్ని అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ కట్టా ప్రవీణ్ కుమార్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఎడవల్లి వెంకటరెడ్డి,పోలీస్‌సిబ్బంది స్వామి ఉన్నారు

# కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ గౌడ్

**జనగామ నియోజకవర్గం. గోపరాజుపల్లి గ్రామ సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగాల నర్సిరెడ్డికి 2,50,000.రూ. ఎల్ ఓ సి అందజేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్**





**మనప్రజాప్రతినిధి// దినపత్రిక,చేర్యాల, జనగామ:**జనగామ నియోజకవర్గం గోపరాజుపల్లి గ్రామానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు లింగాల నర్సిరెడ్డి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతుండగా, స్థానిక జనగామ కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ వెంటనే బీసీ సంక్షేమ మరియు రవాణ శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి రెండు లక్షల యాభై వేల రూపాయల ఎల్ ఓ సి మంజూరు చేయించారు. అట్టి ఎల్ ఓ సి మంజూరు పత్రాన్ని వారికుటుంబసభ్యులకు ఆసుపత్రిలో నాగపురి కిరణ్ కుమార్ అందజేశారు.ఈ సందర్భంగాబాధిత కుటుంబసభ్యులు మాట్లాడుతూ సీఎంఆర్ఎఫ్ ఫండ్ మంజూరు చేయించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు అలాగే నాగపురి కిరణ్ కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనగామ జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గనిపాక మహేందర్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు శామీర్పేట నర్సింగరావు, కె.కరుణాకర్ రెడ్డి, కొన్నే మహేందర్ రెడ్డి, కిసాన్ సెల్ రాజిరెడ్డి, లింగాల రాజేందర్ రెడ్డి, ఉదయ్‌లు పాల్గొన్నారు

## కుకునూరు పల్లి లో జై బాపు జై భీమ్ యాత్ర



**మన ప్రజా ప్రతినిధి కొండపాక/కుకునూరు పల్లి మండల్:**జాతిపిత మహాత్మా గాంధీ ఏఐసిసి అధ్యక్ష పీఠాన్ని చేపట్టి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంలో కుకునూరు పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వీరుపాక శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జి కోఆర్డినేటర్ గజవెల్లి సుదర్శన్ శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి నుండి జై బాపు జై భీమ్ జై స0విధాన్ నినాదంతో మహా పాదయాత్ర ప్రారంభించడం జరిగింది. ఈ యాత్ర మండలంలోని చిన్న కిష్టాపూర్, రామచంద్రపూర్, ముద్దాపూర్ గ్రామాలలో పాదయాత్ర ప్రారంభించడం జరిగిందని పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి, సుదర్శన్ మాట్లాడుతూ.. అంబేద్కర్ ఆశయాలను బాపూజీ సిద్ధాంతాలు పరిరక్షించే పార్టీ కాంగ్రెస్ పార్టీ అని బడుగు బలహీన వర్గాల అభివృద్ధి ఆ ఇద్దరి మహనీయుల ఆశయమని దాని కొనసాగింపుగా తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం అనేక సంక్షేమ పథకాలు అమలుపరుస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు ఈ యాత్రలో పాల్గొనడం జరిగిందన్నారు.

## ప్రతి పేదోడు సన్న బియ్యం తో కడుపు నిండా తినాలనేదే ప్రభుత్వ లక్ష్యం

**కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్**



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 04:**ప్రతి పేద వాళ్ళ సైతం పెద్దల మాదిరిగానే సన్న బియ్యంతో అన్నం తినాలన్న ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిదని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్ ,తీసుకువచ్చిందని అన్నారు,మండల పరిధిలో మక్కారాజపేట గ్రామంలో రాష్ట్ర పౌర సరఫరాల శాఖ ఆధ్వర్యంలో ఆహార భద్రత పథకంలో భాగంగా రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా పంపిణీ వ్యవస్థలో సన్న బియ్యం పంపిణీ పథకం చారిత్రాత్మక నిర్ణయమన్నారు.రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అర్హులైన లబ్ధిదారులను గుర్తించి రేషన్ కార్డులను, అందజేస్తామన్నారు. ఆహార భద్రత కార్డులోని ప్రతి ఒక్క కుటుంబ సభ్యులకి ఆరు కిలోల చొప్పున, అంత్యోదయ కార్డు ఒక్కంటికి 35 కిలోలు చొప్పున, అన్నపూర్ణ కార్డు ఒక్కంటికి 10 కిలోల చొప్పున ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమం లో పంచాయతీ కార్యదర్శి మాదవి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొండల్ రెడ్డి, ఉపాధ్యక్షులు జామల్ పూరి రాజారామ్,మండల యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్,కార్యక్రమంలో డీలర్ శ్రీను,జింక శ్రీనివాస్, యాదిరెడ్డి, మాజీ ఎంపీటీసీ బాలనర్స్, మొగులయ్య, స్వామి, తలారి యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

## కరెంట్ షాక్ కు గుర్రై మరణించిన శివ పార్థివ దేహానికి నివాళులర్పించినా

**రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి**



**వనపర్తి. జిల్లా4 మన ప్రజా ప్రతినిధి:**వనపర్తి మండలం,చిన్న గుంటపల్లె గ్రామానికి చెంది న, శివ నిన్న శ్రీరామనవమి ఏర్పాటులో భాగంగా కరెంట్ షాక్ గుర్రై మరణిం చిన విషయం, స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా తెలుసుకున్న రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు డాక్టర్ జిల్లెల చిన్నారెడ్డి హుటా హుటిన వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లి శివ పార్టీవదేహానికి నివాళులర్పించడం జరిగింది. శివ, కుమారున్ని, తమ్ముణ్ణి, ఓదార్చారు. కాంగ్రెస్ పార్టీ మీ కుటుంబాని అన్ని విధాలుగా ఆదుకుంటుందని ధైర్యంగా ఉండమని మనోధైర్యం చెప్పారు.

## శ్రీ చైతన్య పాఠశాలలో ఘనంగా ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే.






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**స్థానిక శ్రీ చైతన్య పాఠశాల ముస్తఫా నగర్ ఖమ్మం నందు ప్రైమరీ విద్యార్థుల గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమములో 5 వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ సర్టిఫికెట్లను అందచేశారు. పాఠశాల ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియచేశారు.ఈ కార్యక్రమంలో ప్రీ ప్రైమరీ ఇన్చార్జి సంధ్య,ప్రైమరీ ఇన్చార్జి అజిత,డీన్ ప్రవీణ్,ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య ,డీజీఎం చేతన్ ,ప్రీ ప్రైమరీ కోర్డినేటర్ గౌతమి , ప్రైమరీ కోర్డినేటర్ పార్వతి , హై స్కూల్ కోర్డినేటర్ కృష్ణారావు విద్యార్దులకు శుభాకాంక్షలు తెలియజేశారు..

## కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లు ను నిరసిస్తూ సత్తుపల్లి పట్టణంలో ముస్లిం ల ర్యాలీ, సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ బిఆర్ ఎస్, సిపిఐ సిపిఎం





**సత్తుపల్లి మన ప్రజాప్రతినిధి న్యూస్ ఏప్రిల్ 04:**ఖమ్మం జిల్లా సత్తుపల్లి పట్టణంలో స్థానిక జామే మసీదు కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును నిరసిస్తూ శుక్రవారం ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది ముస్లింలు వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, మోడీ నియంతృత్వ , నిరంకుశ విధానాలు మానుకోవాలని నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు.దేవుడి పేరుతో దానం చేసిన ఆస్తుల కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం పెత్తనం చెలాయించి కార్పోరేట్ లకు దోచి పెట్టడానికి ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడుతుందని ర్యాలీలో పాల్గొన్న నేతలు విమర్శించారు.ర్యాలీ అనంతరం స్థానిక తాహశీల్దార్ కార్యాలయంలో యం.ఆర్.ఒ కు వినతిపత్రం అందజేశారు.ఈ ర్యాలీకి సంఘీభావంగా కాంగ్రెస్,బిఆర్ఎస్,సీపీఎం,సిపిఐ తదితరపార్టీలుమద్దతు ప్రకటించాయి.

## విఎంఆర్ స్కూల్లో సైన్స్ డే

**ప్రధానోపాధ్యాయుడు మల్లికార్జున్ రెడ్డి**






**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ కీసర :**మేడ్చల్ జిల్లా కీసర మండలం బండ్లగూడ విఎంఆర్ స్కూల్ లో సైన్స్ డే కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్న 4 వార్డ్ మాజీ కౌన్సిలర్ వెంకటేష్ వారు మాట్లాడుతూ విద్యార్థులకు విద్యతో పాటు ఆట పోటీలు సైన్స్ ప్రాజెక్ట్ వర్క్ అన్ని రకాల క్రీడాలో వారికి ప్రోత్సహించాలని అంతేకాకుండా విద్యార్థులకు అతి తక్కువ ఫీజులో తీసుకుంటూ పేద మధ్యతరగతి విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్న పాఠశాల యాజమాన్యానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకిటి మల్లికార్జున్ రెడ్డి , వాకిటి సుజాత, కే.శ్రీనివాసరెడ్డి, కే.ఉమా, కాలనీ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి బాలకృష్ణ , పరశురాం ఉపాధ్యాయులు ఉపాధ్యాయురాలు విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీ చేపట్టిన మెదక్ఎమ్మెల్యే డాక్టర్ మైనపల్లి రోహిత్ రావు



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 04:**మెదక్ జిల్లా నార్సింగి మండల కేంద్రంలో శేరిపల్లి గ్రామంలో శుక్రవారం నాడు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు పార్టీ నాయకులు కార్యకర్తలు చేత భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు అనంతరం అంబేద్కర్ విగ్రహం మరియు గాంధీ చిత్రపటం వద్ద కొబ్బరికాయ కొట్టి పూలమాలనువేసి నివాళులర్పించారు సందర్భంగా వారు మాట్లాడుతూ జై బాపు జై భీమ్ జై సంవిధాన్ ర్యాలీ లక్ష్యం రాజకీయ ప్రయోజనాల కోసం కాదని గుర్తు చేశారు మహాత్మా గాంధీ మరియు బిఆర్ అంబేద్కర్ చేసిన కృషిని గుర్తు చేసుకోవడమని అన్నారు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పిసిసి కార్యదర్శి సుప్రభాతంరావు బ్లాక్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, శంకరంపేట మాజీ సర్పంచ్ రాజిరెడ్డి, మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, మాజీ సర్పంచ్ తాళ్ల పెద్ద కృష్ణ గౌడ్, చిన్న కృష్ణ గౌడ్, గజ్వేల్ లక్ష్మీనరసింహ, శ్రీరాం భరత్, సంఖాపూర్ కేశవులు, నార్సింగి అంచనూరీ రాజేష్, సంకాపూర్ తాండ రాజా సింగ్, చందు యాదవ్, తదితరులు పాల్గొన్నారు

## చేగుంట లో వాటర్ ప్లాంట్ వెలం 3,80,లక్షలకు పలకిన ధర



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట ఏప్రిల్ 04:**చేగుంట మెజర్ గ్రామ పంచాయతీ అధీనం లో ఉన్న వాటర్ ప్లాంట్ వెలం గ్రామ పంచాయతీ కార్యదర్శి నరేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన వెలంలో పట్టణనికి చేందిన 8మంది వెలం లో పాల్గొన్నారు,అందులో పట్టానికి చెందిన మురారి కుమార్ 3,80 వెల కు దక్కించ్చుకున్నారు, గత ఏడాది 1,20,లక్షలు పొగ ఈ సారి 2,60 లక్షలు ఎక్కువ రావడం పట్ల సంతోషం వ్యక్తం చేసారు, వెలం దకించుకున్న మురారి కుమార్ ను పంచాయతీ నరేష్ అగ్రిమెంట్ పత్రాన్ని అందచేశారు, వాటర్ ప్లాంట్ వెలం లో ఇన్ని రూపాయలు రావడం పట్ల ఇంత లాభం ఉందా అని ఆచార్యం వ్యక్తం చేసారు, అనుమతులు లేని వాటర్ ప్లాంట్ పైన చర్యలు తీసుకోండి పట్టణ కేంద్రం లో ప్రభుత్వం ఎలాంటి అనుమతులు లేయకుండా 15వాటర్ ప్లాంట్ ఉన్నహి అని అవి వారు ప్రజలకు 20లీటర్ నీళ్ల బాటిల్ ను 15,నుండి 20రూపాయలు అమ్ముతున్నారు అని వారు నీటిలో తీయదనం కోసం కెమికల్ కలిపి ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఇప్పటికైనా అధికారులు స్పందించి వాటి పైన తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు

## బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక ఖమ్మం జిల్లా:**పోలీస్ కమిషనర్ కార్యాలయం ఖమ్మం ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ బి. పాపా కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్స్గ్రేసియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికా రులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుం టామన్నారు.